నేడు రవీంద్రభారతిలో గ్రంథావిష్కణ సభ

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 26 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కవుల సంఘం, కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన గ్రంథాల ఆవిష్కరణ సభ బుధవారం సాయంత్రం 6గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో జరుగుతుందని కళాసూర్య అధ్యక్షులు అనుముల ప్రభాకరాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

టోలిచౌకిలో 1500 సైరన్లు ధ్వంసం

కార్లలో సైరన్లు అక్రమంగా అమర్చుకుని తిరుగుతున్న వారి నుంచి స్వాధీనం చేసుకున్న సైరన్లను మంగళవారం సాయంత్రం టోలిచౌకిలో నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ రోడ్ రోలర్‌తో ధ్వంసం చేయించారు. వారం రోజులుగా ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్వాధీనం చేసుకున్న 1500 సైరన్లను టోలిచౌకి మెజిస్టిక్ ఫంక్షన్ హాల్ వద్ద ధ్వంసం చేయించారు. – మెహిదీపట్నం, నవంబర్ 26

గందెమల్లి శ్రీనివాస్‌కు సేవా రత్న అవార్డు

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం సేవా రత్న అవార్డులను అందజేశారు. నల్లకుంటకు చెందిన బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గందెమల్లి శ్రీనివాస్‌కు తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.ఆఫ్ లా బాలకిష్టరెడ్డి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఐఎఫ్ అధ్యక్షుడు డా.రాజనారాయణ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ మేజర్ డా.జయసుధ చౌదరి తదితరులు పాల్గొన్నారు. – అంబర్‌పేట, నవంబర్ 26

నేడు కలుగొట్లలో తిరుపతిరెడ్డి శ్రద్ధాంజలి సభ

అబిడ్స్, నవంబర్ 26 : పోలీస్ శాఖ ఐజీ సుమతి తండ్రి జోగులాంబ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ మాజీ బడుగుల తిరుపతి రెడ్డి శ్రద్ధాంజలి సభను కలుగొట్ల గ్రామం, ఉండవెల్లి మండలం పరిధిలోని కలుగొట్ల గ్రామంలోని వారి స్వగ్రామంలో నిర్వహిస్తున్నట్లు అతని సన్నిహితులు తెలిపారు. సామాజిక సేవ కలిగి ఉన్న బడుగుల తిరుపతిరెడ్డి ఈ నెల 17వ తేదీన మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఆయన సమాజ సేవకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చే వారని, వారి స్వగ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని కొనియాడారు.

దీక్షా దివస్ సమీక్ష సమావేశం

- తరలి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్‌లో పాల్గొన్న నాంపల్లి బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

సమావేశానికి తరలుతున్న వారికి సూచనలు చేస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సమీక్షా సమావేశానికి తరలి వెళ్లిన కార్వాన్ బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి, సత్యనారాయణ తదితరులు

అబిడ్స్ : తెలంగాణ భవన్‌లో జరిగిన హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి గోషామహల్ నియోజకవర్గానికి చెందిన నాయకులు ఆర్‌వీ మహేందర్‌కుమార్, ఆశీశ్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వారికి పలు సూచనలు చేశారు.

మెహిదీపట్నం : బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన దీక్షా దివస్ సమీక్షా సమావేశానికి నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కె.శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి నాంపల్లి ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ తరలివెళ్లారు.

కులగణనపై కేంద్రం ఎందుకు వెనుకడుగు వేస్తుంది

మాట్లాడుతున్న ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ

రవీంద్రభారతి, నవంబర్ 26: దేశవ్యాప్తంగా జంతువుల గణన మీద ధ్యాస పెడుతున్న కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణనపై ఎందుకు వెనుకడుగువేస్తుందో స్పష్టం చేయాలని ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. లక్ష్యసాధన ఫౌండేషన్, తెలంగాణ చైతన్య సమితి, కుసుమ ధర్మ పీఠం ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవం, కవిసమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన ఆయన మాట్లాడుతూ భారతీయ వ్యవస్థలో కులం ముఖ్యభాగమని, దీన్ని బట్టి వారు చేస్తున్న వృత్తుల ఆధారంగా పేదరికాన్ని నిర్ణయించవచ్చన్నారు. కులగణనతోనే వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్, పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్, గంటా మనోహర్‌రెడ్డి, డా. రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యార్థినులు

రవీంద్రభారతి, నవంబర్ 26: విద్యార్థులు కుల,మత,ప్రాంతీయ తత్వ సంకోచిత భావాలు లేకుండా విశాల దృక్పథంతో ఎదగాలని తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి టి. రజని అన్నారు. మంగళవారం సెయింట్ అంథోని విద్యా సంస్థల ఆధ్వర్యంలో 75 రాజ్యాంగ దినోత్సవం, బాలల దినోత్సవ వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజని విచ్చేసి రాజ్యాంగ దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. విద్యావేత్త ఐఏఎస్ సీఎస్‌బీ అకాడమీ డైరెక్టర్ బాలాలత మాట్లాడుతూ.. విద్యార్థులంతా రాజ్యాంగ విలువలను చిన్ననాటి నుంచే నేర్చుకోవాలని అన్నారు. విద్యాసంస్థల అధినేత కొండవీటి జయప్రసాద్, నరిశెట్టి సుందర్‌రాజు,అకాడమిక్ డైరెక్టర్ సరిశెట్టి సరిత ,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు తోడ్పాటునందించాలి

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు తోడ్పాటునందించాలని తెలంగాణ హైకోర్టు జడ్జి ఎస్. నందా అన్నారు. రవీంద్రభారతిలోని మెగాసిటీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురి న్యాయవాదులకు అవార్డులు బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందా విచ్చేసి పలువురు న్యాయవాదులకు న్యాయశ్రీ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.ఎస్‌రావును అవార్డుతో సత్కరించారు. – రవీంద్రభారతి

సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయాలి

నృత్య ప్రదర్శనలో బాలబాలికలు

రవీంద్రభారతి, నవంబర్ 26 : భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. మంగళవారం సాయంత్రం రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో తెలంగాణ భా సంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ, న్యూడెన్ హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ కల్చరల్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ అంశాలపై చిన్నారుల చేసిన సంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సకల కళాకారుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు అశోక్ పవార్, సినీ ఆర్టిస్ట్ నజీర్ బాషలను సన్మానించారు.

రహీంపురాలో కాల భైరవ జయంతి వేడుకలు

రహీంపురాలోని కాల భైరవ ఆలయంలో పూజలు చేస్తున్న ఎస్ఎస్‌కే సమాజ్ ప్రతినిధులు

అబిడ్స్, నవంబర్ 26 : కాల భైరవి స్వామి జయంతి వేడుకలను రహీంపురా ఎస్ఎస్‌కే భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సమాజ్ ఆధ్వర్యంలో స్వామి వారి ఆలయంలో అభిషేకం, అలంకారం, పూజాది కార్యక్రమాలతో పాటు అంకుట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన సమాజ్ ప్రతినిధులు, నగరంలోని వివిధ ప్రాంతాల ప్రజలు విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూజారి రాజేశ్వర్‌స్వామి, నగరి సురేందర్, రతన్ మహేశ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హెచ్ కుమార్, జీత్రి విఠల్, తిరమలి జై ప్రకాశ్, గణేశ్‌పవార్, హెచ్ సురేశ్, సిరిగిరి గోపాల కృష్ణ, కె. రవి, సచిన్ తదితరులు పూజలు నిర్వహించారు.

అయోధ్యకు స్వర్ణ పాదుకల పల్లకీ పాదయాత్ర

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంగం మఠాధిపతి రాహుల్‌దాస్ బాబా తదితరులు

మెహిదీపట్నం, నవంబర్ 26 : దేశంలోనే మొట్టమొదటి సారి భాగ్యనగరం నుంచి అయోధ్యకు రామరాజ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 17 వ తేదీ నుంచి శ్రీరాముని పాదుకల పల్లకి పాదయాత్రను నిర్వహించనున్నట్లు రామరాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగి దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం లంగర్‌హౌస్ సంగం రామాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగం మఠాధిపతి రాహుల్‌దాస్ బాబా, చిలుకూరి రామదాసిరామదీక్ష గురుపీఠం ప్రతినిధులు సురేశ్ ఆత్మారాంలతో కలిసి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 11 వ తేదీ నుంచి రామదీక్ష స్వీకరణను లంగర్‌హౌస్ సంగం రామాలయం ఆవరణలో చేపడతామని, అదే విధంగా డిసెంబర్ 17 వ తేదీ పాదుకల పల్లకి పాదయాత్ర సంగం ముచుకుంద నది తీరంలో రాంలీలా మైదానంలో ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ హైదరాబాద్ లోక్ సభ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, నాయకులు రాకేశ్‌గౌడ్, పూర్ణచందర్ రావు, శోభాపాండే, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీకాంత్

పౌరసరఫరాల శాఖ చౌకధరల దుకాణాల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మూడవ సర్కిల్ అధ్యక్షుడిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుస్తె శ్రీకాంత్ ఎన్నికయ్యారు. తెలంగాణ చౌకధరల దుకాణాల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి పి. నాగరాజు, జై కిషన్‌లు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. – అబిడ్స్, నవంబర్ 26

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులను పంపిణీ చేస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

అబిడ్స్, నవంబర్ 26 : కల్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వెంటనే చెక్కులు విడుదలయ్యేలా చూడాలని గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ అధికారులను ఆదేశించారు. గోషామహల్ నియోజకవర్గానికి చెందిన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు ఆయన నాంపల్లి తాసీల్దార్ ప్రేమ్‌కుమార్, జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. గిర్దవార్ అశ్విన్, అశోక్ పాల్గొన్నారు.

మెహిదీపట్నం : మంగళవారం గోల్కొండ మండలం పరిధిలో 32షాదీ ముబారక్, 22 కల్యాణలక్ష్మి , ఆసిఫ్‌నగర్ మండలంలోని 122 కల్యాణలక్ష్మి ,126 షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, గోల్కొండ తాసీల్దార్ అహల్యా రెడ్డితో కలిసి అందించారు.

చెక్కులను అందజేస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

అయ్యప్పస్వాములకు అన్న ప్రసాద పంపిణీ

అబిడ్స్, నవంబర్ 26 : గోడేకిఖబర్‌లోని భారత్ కమ్యూనిటీ హాల్‌లో అయ్యప్ప మాలధారులకు అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంకట హరణ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యుల నేతృత్వంలో ప్రతి సంవత్సరం ఉచిత అన్న ప్రసాద పంపిణీని చేపడతారు. నవంబర్ నుంచి జనవరి వరకు ఈ పంపిణీ కొనసాగుతుంది. గోషామహల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జి ముఖేశ్‌సింగ్ ఈ ఉచిత అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించి వడ్డించారు.

ఆఫర్ లెటర్లు అందజేత

అబిడ్స్, నవంబర్ 26 : మాసాబ్ ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. మన్నన్‌ఖాన్ ఇంజినీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన 150 మందికి విసాస్ విజన్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు, నాయకులు ఖలీల్ ఉర్ రెహమాన్ ఆఫర్ లెటర్లను అందజేశారు.

నేడు చలో హైదరాబాద్

సుల్తాన్‌బజార్, నవంబర్ 26 : నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేస్తున్న ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్, రెగ్యులరైజేషన్, బే సిక్ పే వేతనం వంటి అంశాలపై ఈ నెల 27న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధనకై నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కోఠిలోని కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర కార్యాలయానికి ఉద్యోగు లందరూ చేరుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఫుట్‌పాత్‌పై వ్యక్తి మృతి

కాచిగూడ, నవంబర్ 26: ఫుట్‌పాత్‌పై వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్, వారాణాసికి చెందిన సాహిద్(40)కాచిగూడ రైల్వేస్టేషన్ ఫుట్‌పాత్‌పై సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

సమాజ మార్పునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రసంగిస్తున్న జడ్జి రఘురామ్, కార్యదర్శి అరుణకుమారి

నాంపల్లి జంగంబస్తీలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ న్యాయమూర్తి నిమ్మ నారాయణ తదితరులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : చట్టాలను ప్రతి ఒక్కరికీ అందించి సమాజ మార్పునకు కృషి చేయాలని నాంపల్లి సీబీఐ కోర్టు జడ్జీ రఘురామ్ స్పష్టం చేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థతో పాటు నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. చట్టాల అమలుకు బాధ్యతాయుతంగా పాటుపడాలన్నారు. హైదరాబాదు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అరుణకుమారి సమక్షంలో వేడుకలు ఘనంగా ముగిశాయి. న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సురేశ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు న్యాయం అందించే విధంగా చట్టాలకు లోబడి కోర్టులు వ్యవహరించాలన్నారు. చట్టాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి తెలిపారు. 16వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ప్రభాకర్ పాడిన దేశభక్తి గీతం అందరినీ ఆకట్టుకుంది. చివరగా రాజ్యాంగంలోని ప్రియాంబుల్ చదువుతూ మెజిస్ట్రేట్లు, జడ్జీలతో సహా న్యాయవాదులు, సిబ్బంది ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి కోర్టులకు చెందిన మెజిస్ట్రేట్లు, జడ్జిలు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, లడ్డా, రమేశ్ పాల్గొన్నారు.

అబిడ్స్ : నాంపల్లి జంగంబస్తీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా న్యాయమూర్తి నిమ్మనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉద్యోగ విభాగం అధ్యక్షుడు చెట్లపల్లి అరుణ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండా కిరణ్‌కుమార్, రెడ్‌హిల్స్ డివిజన్ అధ్యక్షుడు నీరటి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : ఉస్మానియా దవాఖానలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవాలలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కాచిగూడ : దళితులను ఎదగనీయకుండా రాజకీయపార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బబ్లూసింగ్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సునీల్‌బిడ్లాన్ ఆధ్వర్యంలో లింగంపల్లి చౌరస్తాలో వేడుకలను నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బబ్లూ, అంటో, శేషపేరి, మహేశ్‌కుమార్, బొట్టు భాస్కర్, సాయి, గౌతం తదితరులు పాల్గొన్నారు.

నిజాం కళాశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో మాట్లాడుతున కోదండరామ్ తదితరులు

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం భోజగుట్ట శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాశ్ విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు.

గాంధీభవన్‌లో .. చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ న్యాయవాదులుగా చట్టాల అమలుగా తమవంతు పాత్ర పోషించాలని అన్నారు. ఉపాధ్యక్షుడు తిరుపతివర్మ, హైదరాబాద్ జిల్లా లీగల్ సెల్ చైర్మెన్ కిషన్‌రాజ్ చౌహాన్, సభ్యులు పాల్గొన్నారు.

గోల్నాక : అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లోని హైమావతి హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆవుల నిరంజన్ విద్యారులచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాజ్యాంగ విశిష్టతను ఆయన విద్యార్థులకు వివరించారు.

సుల్తాన్‌బజార్ : భారత నిర్మాణానికి రాజ్యాంగమే మూల కారణమని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. ఈ మేరకు మంగళవారం నిజాం కళాశాల ఆడిటోరియంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవాలను నిర్వహించారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రాజశేఖర్, నిజాం కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రేణుక, బీసీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మెలిసా, నిజాం కళాశాల పీఆర్‌వో డాక్టర్ కవితాషిండే తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తున్న హైమావతి హైస్కూల్ కరస్పాండెంట్ ఆవుల నిరంజన్

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బబ్లూ సింగ్, సునీల్‌బిడ్లాన్, శేషపేరి తదితరులు

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉస్మానియా దవాఖాన ఆర్ఎంవోలు జయక్రిష్ణ, విజయభాస్కర్, యూనియన్ నాయకులు

రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు తదితరులు

గోషామహల్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సురేశ్ ముదిరాజ్

మెహిదీపట్నం భోజగుట్ట శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాశ్ విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించి ప్రమాణం చేయించారు

ప్రహరీని ఆనుకొని ఉన్న స్థలం సక్రమమే

సుల్తాన్‌బజార్, నవంబర్ 26 : ఉస్మానియా వైద్య కళాశాల ప్రహరీకి ఆనుకొని ఉన్న స్థలం సక్రమమేనని ఆ స్థల యజమానులు వి. కిషన్‌యాదవ్, వి. సాయిరాంయాదవ్ తెలిపారు. వారు మంగళవారం ఓ దినపత్రికలో(నమస్తే తెలంగాణ కాదు) వచ్చిన వార్తా కథనాన్ని తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సర్కిల్–14 పరిధిలో యథేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ అనే అంశంపై వచ్చిన కథనం పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కోఠి పుత్లీబౌలి చౌరస్తాలోని ఉస్మానియా వైద్య కళాశాల ప్రహరీని ఆనుకొని ఉన్న 264 గజాల స్థలాన్ని అన్ని నియమ నిబంధనల ప్రకారం స్థల యజమాని వాసుదేవ నాయక్ వద్ద 2006లో కొనుగోలు చేశామని,1955 నుంచి ఆ స్థలానికి సంబంధించిన దస్తావేజులు అన్ని ఉన్నట్లు వారు తెలిపారు. ఈ విషయమై త్వరలో ప్రెస్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు.

డ్రగ్స్ ముఠా.. గుట్టురట్టు

సుల్తాన్‌బజార్, నవంబర్ 26 : నిషేధిత నార్కోటిక్ డ్రగ్స్ అల్ప్రాజోలంను రవాణా చేసేందుకు యత్నించిన డ్రగ్స్ ముఠాను గుట్టురట్టు చేసిన అఫ్జల్‌గంజ్ పోలీసులు. ఈ ఘటనలో ఒకరిని అరెస్టు చేసి 500 గ్రాముల అల్ప్రాజోలం నార్కొటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ ముఠా లోని మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇన్‌స్పెక్టర్ నూనావత్ రవి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లోని ప్లాట్‌ఫాం 35 వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు టీజీఏఎన్‌బీ సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద రీతిలో నిలబడి ఉన్న వ్యక్తి ప్లాస్టిక్ బ్యాగ్‌ను తీసుకువెళుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు ఆ వ్యక్తిని ఆపి విచారించగా తన బ్యాగ్‌లో అల్ప్రాజోలం అనే నార్కొటిక్ డ్రగ్ ప్యాకెట్‌లను తీసుకువెళ్తు నట్లు తన పేరు అగ్గి అశోక్‌గౌడ్‌గా వెల్లడించాడు. దీంతో పోలీసులు 517/2024 యూ/ఎస్8(సి)21(సి)ఆఫ్ ఎన్‌డీపీసీ చట్టం,34 టీఎస్ ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ నూనావత్ రవినాయక్ తెలిపారు. ఈ కేసులో రంగారెడ్డి జిల్లా నందిగామ గ్రామానికి చెందిన వ్యాపారి అగ్గి అశోక్‌గౌడ్(53)ను అరెస్టు చేసి 500 నార్కొటిక్ డ్రగ్స్ అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.కాగా ఈ కేసులో పరారీలో ఉన్న సరఫరాదారులు రంగారెడ్డి జిల్లా నందిగామకు చెందిన అగ్గి శ్రీను, నిజామాబాద్ జిల్లా, బోధన్ మండలం సాలూర గ్రామానికి చెందిన మధునాల రాజా గౌడ్, నిజామాబాద్ బోధన్‌కు చెందిన మల్లెపూల లక్ష్మణ్ గౌడ్‌లను త్వరలో పట్టుకొంటామని వివరించారు. ఇటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడానికి 8712671111లో సమాచారం అందించాలని ఆయన కోరారు.

తొలి తెలంగాణ ఉద్యమ నేత గుండెపోటుతో మృతి

గోపాల్‌రావు

కాచిగూడ, నవంబర్ 26: ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమాల్లో పాల్గొని అనేక లాఠి దెబ్బలు తిని జైలుకు వెళ్లి వచ్చిన మాజీ కార్పొరేటర్, 1969 తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్, హిందూ శ్మశానవాటిక ప్రబంధక సమితి అధ్యక్షుడు, తెలంగాణ ఆరేకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాచిగూడ కబేళా గౌరవ అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు(79)మంగళవారం గుండెపోటుతో దవాఖానలో కన్నుమూశారు. గోపాల్‌రావుకు భార్య, కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గోపాల్‌రావు పార్థివ దేహాన్ని ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేక్, వినోద్, మాజీ మంత్రులు, కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్, సందర్శించి నివాళులర్పించారు. నేడు కాచిగూడలోని హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.